

విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ



విద్యా సామగ్రితో విద్యార్థులు

మదనపల్లె అర్బన్: కురబలకోట మండలంలోని పిచ్చ వాండ్లపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో రిటైర్డ్ హెచ్ఎమ్ జి.వి.ప్రసాద్ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకుని మంగళవారం విద్యా ర్థులకు విద్యా సామగ్రి పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఇఒ ఎం.శ్రీనివాసులు హాజరై ముందుగా జాతీయ జెండాను ఎగురవేసి అనంతరం విద్యార్థులకు విద్యా సామగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు స్వర్గీయ బి.రఘుపతి జ్ఞాపకార్థం వారి సతీమణి ఎన్.రమాదేవి ఉచితంగా విద్యా సామగ్రి అందించారన్నారు. విద్యార్థులను చిన్నప్పటి నుండి సేవా భావం అలవర్చుకోవాలని, బాగా చదివి అనుకున్న లక్ష్యాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్ర మంలో హెచ్ఎం వెంకటరమణ, సోమశేఖర్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



అట్ హోమ్ కార్యక్రమంలో జిల్లా అధికార యంత్రాంగంతో కలెక్టర్, ఎస్‌పి, జెసి

సమన్వయంతో జిల్లా అభివృద్ధికి కృషి చేయండి : కలెక్టర్

ప్రజాశక్తి-రాయచోటి/రాయచోటి టౌన్

సమన్వయంతో జిల్లా యంత్రాంగమంతా జిల్లాను అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లేందుకు చిత్తశుద్ధితో కృషి చేయాలని కలెక్టర్ గిరీష అన్నారు. సోమవారం సాయంత్రం కలెక్టర్ బంగ్లాలో ఆహ్లాదకరమైన వాతావరణంలో కన్నుల పండువగా అట్ హోమ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరంలో ఆయా శాఖల వారీగా అభివృద్ధి ఫలాలు సమృద్ధిగా సిద్ధించాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలోనే అన్నమయ్య జిల్లాను అభివృద్ధిలో ఓ ప్రత్యేక గుర్తింపును తీసుకురావాలని చెప్పారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేసేందుకు మరింత మెరుగైన ప్రణాళికలతో సమర్థవంతంగా పనిచేయాలని పేర్కొన్నారు. శాసనసభ వ్యవహారాల సమన్వయకర్త గడికోట శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టి అమలు చేస్తోందన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఆ సంక్షేమ ఫలాలు అందించేందుకు అధికారులు అందరూ బాధ్యతాయుతంగా కృషి చేయాలని కోరారు. జిల్లా అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు పరస్పర సహకారంతో పని చేయాలని తెలిపారు. రాబోవు రోజుల్లో అన్నమయ్య జిల్లాకు ఓ ప్రత్యేక గుర్తింపును తీసుకురావాలని అధికారులను కోరారు. ఎస్పీ గంగాధర్‌రావు మాట్లాడుతూ జిల్లాలో జిల్లా యంత్రాంగం, పోలీసు శాఖలు ఒక మంచి అవగాహనతో సమన్వయంగా జిల్లా అభివృద్ధి కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. పేరడ్ గ్రౌండ్లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను విజయవంతంగా నిర్వహించిన అధికారులందరినీ అభినందించారు. అట్ హోమ్ ఒక మంచి కార్యక్రమం జిల్లా స్థాయి అధికారులు అందరూ పాల్గొని ఉల్లాసంగా గడపడం చాలా సంతోషంగా ఉందన్నారు. అనంతరం కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్యేలు ప్రతి టేబుల్ వద్దకు వచ్చి అధికారులను ఆత్మీయంగా పలకరిస్తూ ఉల్లాసంగా గడిపారు. అట్ హోమ్ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్, డిఆర్ఒ సత్యనారాయణ, ఆర్‌డిఒలు రంగస్వామి, మురళి, రామకృష్ణారెడ్డి, డిఆర్‌డిఎ, డ్వామా పీడీలు మద్దిలేటి, సత్యనారాయణ, పట్టు పరిశ్రమ శాఖ జెడి రాజశేఖర్‌రెడ్డి, విద్యుత్ శాఖ డిఇ చంద్రశేఖర్‌రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఇ ప్రసన్న కుమార్, సమాచార శాఖ డిఐపిఆర్ఒ భరత్ కుమార్‌రెడ్డి, డిపిఆర్ఒ పురుషోత్తం, పిఆర్ఒ ధర్మా నాయక్, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటింటా సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-నిమ్మనపల్లె

వైసిపి ప్రభుత్వంలో గత నాలుగేళ్లుగా ప్రతి ఇంటా సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఎమ్మెల్యే నవాజ్‌బాషా అన్నారు. మంగళవారం నిమ్మనపల్లి పంచాయతీలోని ఉప్పరపల్లి, దండువారిపల్లి, ఎద్దులవారిపల్లి, పెద్దమాదిగపల్లి గ్రామాల్లో వైఎస్ఆర్సిపి నాయకులు విజయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం జరిగింది. ఎంపిపి నరసింహులు, సింగిల్ విండో అధ్యక్షులు రెడ్డిశేఖర్ రెడ్డి, మండల వైసిపి ఇన్చార్జి ఆర్.ఐ రమణారెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ రామమోహన్ రెడ్డిలతో కలిసి ఎమ్మెల్యే గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి లబ్ధిదారులతో మాట్లాడారు. ప్రభుత్వం గత నాలుగేళ్లుగా అందించిన సంక్షేమ పథకాల లబ్ధిని వివరించే బ్రౌచర్ ను లబ్ధిదారులకు అందించి, సంక్షేమ పథకాల ద్వారా పొందిన సాయాన్ని వివరించారు. స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా అని అధికారుల పనితీరు ఎలా ఉంది అని ఆరాతీశారు. సమస్యలు ఏమైనా ఉంటే చెప్పాలంటూ ఎమ్మెల్యే స్థానికులను అడిగారు. గ్రామాల్లో అవసరమైన రోడ్లు, మురుగునీటి కాలువల నిర్మాణం, త్రాగునీటి కొళాయిలు ఏర్పాటు, పింఛన్లు, రేషన్ కార్డుల మంజూరు, రెవిన్యూ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి ప్రజలు తెచ్చారు. సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు అక్కడికక్కడే ఎమ్మెల్యే ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని ప్రజలు మరోసారి అధికారం చేపట్టేలా ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచులు సుబ్రమణ్యం, చంద్రాయుడు, వైస్ ఎంపిపి జయప్రకాశ్ రెడ్డి, నాయకులు హనుమంతు, శ్రీనివాసులు, నరేంద్ర రెడ్డి, శశిధర్ రెడ్డి, హేమంత్, గంగాధర, శంకర, గోపాలకృష్ణ, రవి, నాగరాజా, తహశీల్దార్ మంజుల, ఎంపిడిఒ శేషగిరిరావు, డిటి సిరాజుద్దీన్, మండల సర్వేయర్ మురళి నాయక్, ఏఈలు హరినాద్ రెడ్డి, వసంత రెడ్డి, అమర్నాథ్, ఎపిఒ రమేష్, పంచాయతీ కార్యదర్శి వెంకటరమణారెడ్డి పాల్గొన్నారు.

సంక్షేమానికి పెద్దపీట

అవినీతి రహిత సమాజ స్థాపనకు ప్రభుత్వం కృషి - స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి

ప్రజాశక్తి - రాయచోటి టౌన్/రాయచోటి

రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖ మంత్రి, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. అన్నమయ్య జిల్లాలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్ మైదానంలో 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి జాతీయ పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా జిల్లాలో అమలు చేస్తున్న ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలకు సందేశమిచ్చారు. వివిధ శాఖలు మార్చ్ ఫాస్ట్ నిర్వహించాయి. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమాభివృద్ధి కార్యక్రమాల లక్ష్య సాధనలో ముందంజలో ఉన్నామన్నారు. అభివృద్ధిలో జిల్లాను అగ్రపథంలో నిలిపేందుకు అందరం అంకితభావంతో కృషి చేద్దామని తెలిపారు. జిల్లాలో సాధారణం కన్నా 33 శాతం తక్కువ వర్షపాతం నమోదైందన్నారు. జిల్లాలోని 400 ఆర్బికేల ద్వారా రైతన్నలకు నాణ్యమైన విత్తనాలను ఇప్పటికే పంపిణీ చేశామని తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.4,996 కోట్ల ఆర్థిక లక్ష్యానికి గాను ఇప్పటికే రూ.2,833 కోట్లు పంట రుణాలను మంజూరు చేశామని పేర్కొన్నారు. వ్యవసాయానికి పగటిపూటే 9 గంటలు నాణ్యమైన విద్యుత్తును ఉచితంగా సరఫరా చేస్తున్నామన్నారు. జిల్లాలో 400 రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ఈ కేంద్రాల ద్వారా 2023 ఖరీఫ్ సీజనుకు గాను రూ.20 కోట్ల సబ్సిడీతో 75,600 మంది రైతులకు 58,687 క్వింటాళ్ల విత్తనాలను అందించామన్నారు. పాడి పరిశ్రమ ద్వారా జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేట్ పరంగా సరాసరిన 6 నుంచి 8 లక్షల లీటర్ల పాల ఉత్పత్తి జరుగుతోందన్నారు. రాబోయే రెండు సంవత్సరాలలో 10 లక్షల లీటర్ల మేర పాల ఉత్పత్తి పెంచడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో 12 వేల హెక్టార్లలో బిందు, తుంపర సేద్యం అమలు చేయడం లక్ష్యం కాగా ఇప్పటి వరకు 18 వేల మంది రైతులు 14700 హెక్టార్లకు పరికరాల కొరకు ఆర్.బి.కెల ద్వారా నమోదు చేసుకున్నారని పేర్కొన్నారు. నాడు-నేడు పథకం జిల్లాలో రెండవ దశలో రూ.277 కోట్ల అంచనా ఖర్చుతో అదనపు తరగతి గదులు, మరుగుదొడ్లు, ఎలెక్ట్రిఫికేషన్, ఇంగ్లీషు ల్యాబ్, తాగు నీటి వసతి వంటి సదుపాయాలనకల్పించామని పేర్కొన్నారు. ఫ్యామిలీ డాక్టర్ విధానంతో వైద్యాధికారుల బృందం గ్రామాలలో ప్రజల ఇంటి వద్దనే 14 రకాల డయాగ్నోస్టిక్స్ సేవలు, సాధారణ రుగ్మతులు, దీర్ఘకాలిక సమస్యలకు సేవలను అందిస్తున్నామన్నారు. ప్రజల నుండి వచ్చిన అర్జీలను సమర్థవంతంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. పేదవాని సొంత ఇంటి కలను నిజం చేయడానికి జిల్లాలో ఇప్పటి వరకు రూ.707 కోట్లు వ్యయంతో 74,418 గృహాల నిర్మాణ పనులు చేపట్టామన్నారు. రాష్ట్రంలో అన్ని ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి దివంగత మహానేత వైఎస్ఆర్ కలలుగన్న జలయజ్ఞాన్ని కొనసాగించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళుతోంది. చెరువులను పునరుద్ధరించి జలకళను తీసుకువచ్చి తద్వారా లక్షలాది రైతు కుటుంబాలకు వెలకట్టలేని లబ్ధిని చేకూర్చే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు.



త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనం చేస్తున్న జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి, కలెక్టర్ గిరీష, ఎస్‌పి గంగాధర్‌రావు, జెసి ఫర్మాన్ అహ్మద్‌ఖాన్




పోలీసు గౌరవవందనం స్వీకరిస్తున్న మంత్రి గోవర్ధన్‌రెడ్డి

సీనియర్ సిటిజన్లకు సన్మానం : 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా కలెక్టర్ గిరీష, ఎస్‌పి గంగాధరరావులతో కలిసి సీనియర్ సిటిజన్లు రామాపురం మండలం పొత్తుకూరుపల్లి వీరబల్లి రామన్న, అదే మండలం సుద్దమల్ల గ్రామానికి చెందిన సుద్దమల్ల నాగమ్మను ఘనంగా సత్కరించారు.

ఆకట్టుకున్న శకటాల ప్రదర్శన : జిల్లా అభివృద్ధిని ప్రతిబింబించేలా వివిధ ప్రభుత్వ శాఖలు ప్రగతి శకటాలను ప్రదర్శించారు. ఇందులో దిశా బృందం, మైన్ ప్రొటెక్టెడ్ వాహనం, వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ, పశుసంవర్ధక శాఖ, గృహనిర్మాణ శాఖ, సర్వే, ల్యాండ్ రికార్డ్స్ శాఖ, పంచాయతీ రాజ్ శాఖ, గ్రామీణ నీటి సరఫరా సంస్థ (ఆర్డబ్ల్యూఎస్) శాఖ, జిల్లా నీటి యాజమాన్య సంస్థ (డ్వామా), విద్యాశాఖ, రాయచోటి పురపాలక సంఘం శకటం, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, 108/104/102 వాహనాలు ప్రగతి శకటాలను ప్రదర్శించాయి. అనంతరం పోలీసు జాగిలాలు 'జూలీ, జాకీ, మ్యాగీలు' చేసిన... హార్డిల్ జంప్, అగ్నిప్రమాద సమయాలు, నేరస్తులు వదిలి వెళ్లిన వస్తువులను, పట్టుకోవడం, నేరస్తులను గుర్తించడం, ఎర్రచందనం వాహనాల గుర్తింపు, స్టంట్ జంప్, తదితరాలు చూపర్లను సంభ్రమాశ్చర్యాలకు గురి చేయగా ప్రతి ఒక్కరూ చప్పట్లతో అభినందించారు. అగ్నిమాపక శాఖ వారు చూపిన అగ్నిమాపక విన్యాసాలు ఆకట్టుకున్నాయి. 120 మంది రాయచోటి శ్రీ సాయి కాన్సెప్ట్ స్కూల్ వారు దేశమంటే మతం కాదు, మట్టి కాదోయ్ అంటూ చేసిన నృత్యం, కార్గిల్ వార్‌ను స్ఫురించేలావీరోచితంగా పోరాడిన దేశ సైనిక పాటవాన్ని ప్రదర్శిస్తూ కలికిరి సైనిక్ స్కూల్ చేసిన నృత్యాలు దేశభక్తిని ప్రేరేపించాయి. మదనపల్లికి చెందిన పీపల్ ట్రీ స్కూల్ వారు స్వాతంత్ర సమరయోధులు, మహాత్ములను, మహనీయుల వేషధారణలతో విద్యార్థులు చేసిన నృత్యం అందరిని ఆకట్టుకున్నాయి. కలికిరి సైనిక్ పాఠశాలకు ప్రథమ బహుమతి, మదనపల్లె పీపల్ ట్రీ స్కూలుకు ద్వితీయ బహుమతి, రాయచోటి శ్రీ సాయి కాన్సెప్ట్ స్కూల్ వారికి తృతీయ బహుమతి అందజేశారు. ఉత్తమ శకటాల ప్రదర్శనలో భాగంగా జిల్లా నీటి యాజమాన్య సంస్థ డ్వామాకు ప్రథమ బహుమతి, దిశ వాహనానికి ద్వితీయ బహుమతి, రాయచోటి నగరపాలక సంస్థకు తృతీయ బహుమతి లభించింది. అనంతరం పోలీసు శాఖలో ఉత్తమ సేవలందించినందుకు కేంద్ర ప్రభుత్వం ద్వారా అవార్డులు అందుకున్న పోలీసు శాఖ అధికారులు, సిబ్బందికి అభినందనలు తెలియజేయడంతో పాటు, సేవ పతకం, ప్రశంసా పత్రాలు అందజేశారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు, అవార్డులు, బహుమతులను ఇంఛార్జి మంత్రి బహుకరించారు.

సంక్షేమ పథకాలపై ఎగ్జిబిషన్ల ఏర్పాటు: పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో వివిధ ప్రభుత్వ శాఖలు సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలపై ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ స్టాళ్లను రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖా మంత్రి, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి, కలెక్టరు గిరీష, ఎస్‌పి గంగాధరరావు, జెసి ఫర్మన్ అహ్మద్ ఖాన్, డిఆర్ఒ సత్యనారాయణ, ఆర్‌డిఒలు, జిల్లా అధికారులు సందర్శించారు.అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై జిల్లా వ్యవసాయ శాఖ, జిల్లా పశుసంవర్ధక, మత్స్యశాఖ, జిల్లా ఉద్యాన శాఖ, జిల్లా నీటి యాజమాన్య సంస్థ, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, మెప్మా, జిల్లా గృహ నిర్మాణ శాఖ, జిల్లా చేనేత జౌళి శాఖ, జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ, జిల్లా విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు, వయోవృద్ధులు సంక్షేమ శాఖ, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ, ఎగ్జిబిషన్ స్టాల్స్ లను ఏర్పాటు చేశారు. 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా. పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో వివిధ ప్రభుత్వ శాఖలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై ఏర్పాటుచేసిన స్టాళ్లను సందర్శించిన అనంతరం రూ.1.12 కోట్ల విలువైన ఆస్తులను జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి లబ్ధిదారులకు అందజేశారు. ఇందులో పరిశ్రమల శాఖ తరపున జగనన్న బడుగు వికాసం పథకం కింద సుమారు రూ.47 లక్షలు సబ్సిడీ విలువతో తొమ్మిది కార్లను, వ్యవసాయ శాఖ తరపున రూ.42 లక్షలతో 7 ట్రాక్టర్‌లను, మత్స్యశాఖ ద్వారా రూ.2.60 లక్షల సబ్సిడీతో ఒక ఆటో రూ.20 లక్షల రాయితీతో 25 మంది లబ్ధిదారులకు డ్రిప్ పరికరాలు పంపిణీ చేశారు. అనంతరం జాతీయ గీతాలాపనతో 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల కార్యక్రమాలు ముగిశాయి.



మహిళలకు ఆటో తాళాలు అందజేస్తున్న మంత్రి గోవర్ధన్‌రెడ్డి



నృత్య ప్రదర్శన చేస్తున్న విద్యార్థులు



సీనియర్ సిటిజన్‌ను సన్మానిస్తున్న మంత్రి, కలెక్టర్, జడ్పీ చైర్మన్




సీనియర్ సిటిజన్‌ను సన్మానిస్తున్న మంత్రి, కలెక్టర్, జడ్పీ చైర్మన్



పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో టెన్నిస్ కోర్టును ప్రారంభిస్తున్న మంత్రి గోవర్ధన్‌రెడ్డి

ఉత్తమ సేవలకు ప్రశంసా పత్రాలు

రాయచోటి/రాయచోటి టౌన్ : జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో, స్వచ్ఛంద సంస్థ ద్వారా సమాజానికి ఉత్తమ సేవలు అందించిన అధికారులు, సిబ్బందికి, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు 77వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పుస్కరించుకుని ప్రశంసా పత్రాలు ప్రదానం చేశారు. మంగళవారం పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి చేతుల మీదుగా అవార్డులను ప్రదానం చేశారు. మంత్రితో పాటు కలెక్టర్ గిరీష, ఎస్‌సి గంగాధర్‌రావు, జెసి ఫర్మాన్ అహ్మద్‌ఖాన్, వివిధ శాఖల అధిపతులు ఉన్నారు.



మంత్రి నుంచి ప్రశంసాపత్రం అందుకుంటున్న జెసి ఫర్మాన్ అహ్మద్‌ఖాన్



ప్రశంసాపత్రం అందుకుంటున్న డిఆర్ఒ సత్యనారాయణ



ప్రశంసాపత్రం అందుకుంటున్న రాయచోటి ఆర్‌డిఒ రంగస్వామి



ప్రశంసాపత్రం అందుకుంటున్న డిఎంహెచ్ఒ డాక్టర్ ఎన్.కొండయ్య



ప్రశంసాపత్రం అందుకుంటున్న విద్యుత్ ఎస్ఇ చంద్రశేఖర్‌రెడ్డి



ప్రశంసాపత్రం అందుకుంటున్న కలెక్టరేట్ ఎఒ బాలకృష్ణ



ప్రశంసాపత్రం అందుకుంటున్న డివిసి జిఎం నాగరాజు



ప్రశంసాపత్రం అందుకుంటున్న డిఆర్‌డిఎ పీడీ మద్దిలేటి



ప్రశంసాపత్రం అందుకుంటున్న అగ్నిమాపక అధికారి అనిల్‌కుమార్



ప్రశంసాపత్రం అందుకుంటున్న ఇరిగేషన్ ఎస్ఇ కృష్ణమూర్తి



ప్రశంసాపత్రం అందుకుంటున్న ఉద్యాన అధికారి రాజశేఖర్‌రెడ్డి



ప్రశంసాపత్రం అందుకుంటున్న డిపిఆర్ఒ పురుషోత్తం



ప్రశంసాపత్రం అందుకుంటున్న ఎడి జయరాజ్



ప్రశంసాపత్రం అందుకుంటున్న పిఆర్ఒ ధర్మానాయక్

నాటి త్యాగ ఫలితమే నేటి స్వేచ్ఛా జీవితం


రైల్వేకోడూరు : స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే శ్రీనివాసులు


కలికిరి : 250 అడుగుల జెండాతో నిర్వహిస్తున్న ర్యాలీ


పీలేరు : జాతీయ పతాకాలతో నృత్యం చేస్తున్న విద్యార్థులు

స్వాతంత్ర్య వేడుకల్లో వక్తలు

వాడవాడలా ఎగిరిన త్రివర్ణ పతాకం

ఈనాడు మనందరం సంతోషంగా ఉన్నామంటే ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితమే కారణమని పలువురు వక్తలు పేర్కొన్నారు. మంగళవారం జిల్లా వ్యాప్తంగా 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అన్ని ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాలు, పాఠశాలల్లో మూడు రంగుల జెండాను ఎగురవేసి గౌరవవందనం చేశారు. స్వాతంత్ర్య ఉద్యమంలో అశువులుబాసిన నాయకులను స్మరించుకున్నారు.

మదనపల్లె అర్బన్ : భారతదేశానికి స్వాతంత్ర్యాన్ని సాధించే క్రమంలో ఎంతోమంది మహనీయులు తమ ప్రాణాలను త్యాగం చేశారని, వారి త్యాగాలు చిరస్మరణీయమని మదనపల్లి ఎమ్మెల్యే ఎం.నవాజ్‌బాషా కితాబునిచ్చారు. 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని మంగళవారం మదనపల్లి పట్టణంలో ఎంపిడిఒ, మునిసిపల్ కార్యాలయం, ఈద్గామైదానం, జిల్లా ప్రభుత్వ ఆస్పత్రి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ పతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనం చేశారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ వి.మనూజా రెడ్డి, వైస్ ఛైర్మన్లు జింకా వెంకటాచలపతి, నూర్‌అజాం, మార్కెట్‌యార్డ్ కమిటీడైరెక్టర్ తట్టి శ్రీనివాసులు రెడ్డి, జెసిఎస్ కన్వీనర్ అనంత మునిశేఖర్,తొగట కార్పొరేషన్ డైరెక్టర్ శీలం రమేష్,కమిషనర్ ప్రమీల తదితరులు పాల్గొన్నారు. **సబ్ కలెక్టర్ కార్యాలయంలో :** సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆర్‌డిఒ మురళి జాతీయ జెండాను ఎగురవేశారు. **కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో :** భారత స్వతంత్ర సంగ్రామంలో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పాత్ర అమోఘమైందని కాంగ్రెస్ పార్టీ పీలేరు నియోజకవర్గం కన్వీనర్, మదనపల్లి పట్టణ అధ్యక్షులు ఎస్.రెడ్డి సాహెబ్ పేర్కొన్నారు. పట్టణంలోని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలు కలిసి 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనం చేశారు. కార్యక్రమంలో కె.మీనా కుమారి,మహబూబ్ పీర్,వై.సురేంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు. **రాజంపేట అర్బన్ :** స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల వ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలతో పాటు వివిధ రాజకీయ పార్టీల నాయకులు జాతీయ జెండా ఎగురవేశారు. వాడవాడలా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. ఆర్‌డిఒ కార్యాలయంలో ఆర్‌డిఒ రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో శాసనసభ్యులు మేడా వెంకట మల్లిఖార్జునరెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వివిధ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అలాగే వివిధ శాఖలలోని ప్రభుత్వ ఉద్యోగులు వారు చేసిన సేవలకు ఉత్తమ ఉద్యోగులుగా ఎమ్మెల్యే మేడా, ఆర్డీవో రామకృష్ణారెడ్డి చేతులు మీదుగా ప్రశంసా పత్రాలు అందుకున్నారు. **నందలూరు:** మండలంలో 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిపి మేడా విజయభాస్కర్‌రెడ్డి, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ కృపానందం, జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నందు జడ్జి కే.లత, స్థానిక పోలీస్ స్టేషన్ నందు ఎస్సై జావిద్, నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయం నందు సర్పంచ్ జంబు సూర్యనారాయణ, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు జ్యోతిశివ, ప్రైవేటు మరియు ప్రభుత్వ పాఠశాలలో, ప్రభుత్వ కార్యాలయాలలో 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని స్వాతంత్ర ఉద్యమకారులను, దేశం కోసం ప్రాణాలు అర్పించి భారతీయ భావిత రాలకు బంగారు బాట వేసిన ప్రతి త్యాగమూర్తికి ఈ సందర్భంగా స్మరించుకుని నివాళులు అర్పించి జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ సౌభాగ్యమ్మ, గడికోట ఉషా సుబ్బారెడ్డి, ఎంపిటిసిలు సర్పంచులు మండల కో-ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు. **గాలివీడు :** మండలంలోని ప్రభుత్వ, ప్రయివేట్ ఉన్నత పాఠశాలలో, ప్రభుత్వ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తహశీల్దార్ దైవ దినం పోలిస్టేషన్‌ల ఎఎస్ఐ అంజిరెడ్డి, ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిపి ప్రభావతి, జడ్‌పిటిసి,ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **కలకడ:** త్రివర్ణపు జెండా వాడవాడల రెపరెపలాడింది. మండలంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు , సచివాలయాలలో ,వసతి గృహాలలో, పోలీస్ స్టేషన్ లలో, త్రివర్ణపు జెండాను ఎగురవేసి జండా వందనం సమర్పించారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ఎపిపి శ్రీదేవి రవికుమార్, ఎంపిడిఒ పరమేశ్వర్ రెడ్డి, తహశీల్దాం కార్యాలయంలో తహశీల్దార్ ప్రదీప్, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ తిప్పేస్వామి, సర్కిల్ కార్యాలయంలో సిఐ నాగేంద్ర, ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, వెలుగు కార్యాలయంలో ఎపిఎం రమేష్ ,ఎస్‌సి బాలురు వసతి గృహంలో రమేష్ బాబు, బిసి వసతి గృహంలో సుబ్బరామయ్య ,ప్రభుత్వ వైద్యశాలలలో డాక్టర్లు కిషోర్ కుమార్ రెడ్డి, మల్లికార్జున ప్రాంతాలలో త్రివర్ణపు జెండాను ఎగురవేసి వందన సమర్పణ గావించారు. **ఉత్తమ సేవలకు పురస్కారం :** ఉత్తమ సేవలకు ప్రశంసా పత్రం లభించిందని ఎంపిడిఒ పరమేశ్వరుని తెలిపారు. మండల కేంద్రమైన స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఇఒపిఆర్‌డిగా విధులు నిర్వహిస్తున్న లతీఫ్‌ఖాన్, జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్నబాషా మొహిద్దిన్ ఉత్తమ సేవలను ప్రభుత్వం , ఉన్నత అధికారులు గుర్తించి అతనికి ప్రశంసా పత్రం అందజేయడం జరిగిందన్నారు. **బి.కొత్తకోట :** నగర పంచాయతీ నందు 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. నగర పంచాయతీ పారిశుధ్య కార్మికులకు, వాటర్‌మ్యాన్, పంచాయతీ సిబ్బందికి భోజనాలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో నగర పంచాయతీ అకౌంట్ ఆఫీసర్ బి.రమాదేవి, ఆర్ఐ శ్రీనివాసులు, ఒకటో సచివాలయం వెల్ఫేర్ మౌలా, సచివాలయం -2 ఇంజనీర్ అసిస్టెంట్ సరోజ్, పంచాయతీ సిబ్బంది రాంబాబు, సమీర్, అంజి, వాటర్ మెన్ శివ,తదితరులు పాల్గొన్నారు. చాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో ఎస్.ఐ.గారిచే జెండా వందవం స్వీకరించి ర్యాలీ ప్రారంభించారు. కార్పెంట్ యూనియన్ ఆధ్వర్యంలో జెండా వందనం కార్యక్రమం నిర్వహించి బైక్ ర్యాలీ నిర్వించినట్లు సలీంబాషా తెలిపారు. **నిమ్మనపల్లి :** నిమ్మనపల్లి మండలం నందు 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు వారి కార్యాలయాల వద్ద, స్థానిక ప్రజలు ఇళ్ల వద్ద ఘనంగా నిర్వహించారు. రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ సిఆర్.మంజుల, ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిపి నరసింహులు, ఎంపిడిఒ శేషగిరిరావు, సింగిల్‌విండో అధ్యక్షులు రెడ్డిశేఖర్‌రెడ్డి, మండల వైసిపి ఇన్‌ఛార్జి ఆర్ఐ రమణారెడ్డి, ఎంఇఒ కార్యాలయంలో ఎంఇఒలు పద్మావతి, నారాయణ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ దీక్షితారాణి, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ రామకృష్ణ, గ్రామ సచివాలయాల్లో సర్పంచులు ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి జయప్రకాశ్ రెడ్డి, ఎంపిటిసి రెడ్డి వెంకటేష్, యుఓపిఆర్డి చలపతిరావు, ఎపిఒ రమేష్, డిటిలు తపస్విని, సిరాజుద్దీన్, ఆర్ ఐ రాంప్రసాద్, సర్పంచులు, ప్రభుత్వ అధికారులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు. **పెనగలూరు :** దేశాన్ని కార్పొరేట్ల దోపిడి నుంచి కాపాడుకోవడామే నిజమైన దేశభక్తని ఎస్‌ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు చిన్నరెడ్డి మాట్లాడుతూ ఎస్‌ఎఫ్ఐ అధ్వర్యంలో 77 వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ జెండాలతో స్వతంత్ర సమర యోధుల ఆశయాలను స్ఫూర్తి లో ముందుకుపోవలి అని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 77 ఏళ్ల పూర్తి అవుతున్న ప్రజల జీవన ప్రమాణాలు ఏ మాత్రం మార్పు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కొద్ది మంది మాత్రమే దేశ సంపదను అక్రమంగా కొల్లగొడుతున్నారని అన్నారు. కోట్లాది మంది పేదలకు నేటికీ మూడు పూటలు తిండి కూడా దొరకని పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. పెరుగుతున్న ధరలు, నిరుద్యోగం, నేడు దేశాన్ని పట్టి పీడుస్తున్నా ప్రధాన సమస్య అని కానీ నేడు దేశాన్ని పాలిస్తున్నా పాలకులు మాత్రం దాని గురించి మాట్లాడేందుకు సిద్ధంగా లేరని అన్నారు. కార్పొరేట్ల కూటమి నేడు దేశాన్ని పాలిస్తూ అదానీ-అంబానీలకు దేశ సంపదను దోచిపెడుతున్నారని విమర్శించారు. ఓట్ల కోసం అందుకే నేడు విద్యార్థులు యువత జాతీయ సమైక్యతను కాపాడుకునేందుకు ప్రతిజ్ఞ పూనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్ఐ పెనగలూరు మండల నాయకులు భద్ర, విష్ణు, నరసింహ, భారత్ ,శ్రీహరి పాల్గొన్నారు. **పీలేరు :** పట్టణంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రయివేట్ విద్యాసంస్థల్లో త్రివర్ణ పతాకాలను ఎగురవేసి స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను గుర్తుకు చేసుకున్నారు. పట్టణంలోని న్యాయస్థానంలో న్యాయమూర్తి శ్రీనివాసులు నాయక్, రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దారు ధనుంజయులు, పోలీస్ స్టేషన్లో సిఐ మోహన్ రెడ్డి, ఎపిఎస్‌పిడిసిఎల్ కార్యాలయంలో ఇఇ మునిచంద్ర, ఎంపిడిఒ కార్యాలయంలో వైస్ ఎంపిపి హరితావెంకటరమణ, విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యాలయంలో సంఘ అధ్యక్షులు వగళ్ళ చంద్రారెడ్డి జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. పలువురికి ప్రశంసా పత్రాలు : పీలేరు తహశీల్దారు ధనుంజయులు, ఎంపిడిఒ డాక్టర్ మురళీమోహన్ రెడ్డి, ఎస్ఐ నరసింహుడు ఉత్తమ సేవా పురస్కారాలను అందుకున్నారు. 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా మంగళవారం అన్నమయ్య జిల్లా, రాయచోటి పోలీస్ ఫరేడ్ మైదానంలో ఉత్తమ సేవలందించిన ప్రభుత్వ అధికారులకు వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ గిరీశా పిఎస్, ఎస్పి గంగాధరరావు చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో భాగంగా పీలేరు మండల ప్రజలకు ఉత్తమ సేవలందిస్తూన్న తహశీల్దారు ధనుంజయులు, ఎంపిడిఒ డాక్టర్ మురళీమోహన్ రెడ్డి, ఎస్ఐ నరసింహుడు కూడా ఉత్తమ సేవా పురస్కారాలను అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉత్తమ పురస్కారం అందుకోడం పట్ల ఆనందాన్ని వ్యక్తం చేశారు. అన్నమయ్య జిల్లా ఏర్పడ్డాక తహశీల్దారు ధనుంజయులు వరుసగా మూడవసారి ఉత్తమ సేవా పురస్కారాలను అందుకున్నారు. **వీరబల్లి :** 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు మండల వ్యాప్తంగా ఎంపిపిరాజేంద్రనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. గుర్రప్ప గారి పల్లి పంచాయతీ దక్షత్ ఫౌండేషన్ యజమాని శ్రీరాముల రెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చమర్థి వాళ్ల పల్లి విద్యార్థికి అత్యధిక మార్కులు సాధించినందుకు రూ. 5116 బహుమతిగా, ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు బొంగాని జనార్ధన్ మొదటి బహుమతిగా రూ.1116, ద్వితీయ బహుమతిగా రూ .1000 ఎంపీపీ రాజేంద్రనాథ్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. వీరబల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ర్యాలీగా బస్టాండ్ వరకు వెళ్లి మానవహారం ఏర్పాటు చేశారు. ప్రభుత్వ, ప్రయివేట్ కార్యాలయాల్లో జెండా ఎగరవేసి దేశభక్తిని చాటుకున్నారు. కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు గాలివీటి వీరనాగిరెడ్డి, జడ్‌పిటిసి శివరాంగౌడ్, ఎంపిటిసిలు, జడ్‌పిటిఇసలు, సర్పంచులు, శ్రీరాములు రెడ్డి, ఎంపిడిఒ మల్లీశ్వరి, తాసిల్దార్ మహేశ్వర్ రెడ్డి, సుమర్తి సుబ్బరామరాజు, ఎర్రగడ్డ సుబ్బారామరాజు పాల్గొన్నారు. **కలికిరి :** 77వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను కలికిరి మండలంలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం సిఆర్‌పిఎఫ్; సిఐఎటి ఆధ్వర్యంలో కమాండెంట్ రాజేష్‌కుమార్, నీరజ్‌కుమార్ పాండే జాతీయ జెండాను ఆవిష్కరించి దేశ రక్షణలో సిఆర్‌పిఎఫ్ పాత్ర గురించి జవాన్లకు వివరించారు. సైనిక్ స్కూల్లో ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించి విద్యార్థులచే సైనిక వందన స్వీకరించారు. బిఎస్‌ఎఫ్ఐ టి బిపి కేంద్రాల్లో జాతీయ జెండాను ఎగరవేసి సైనిక వందనం స్వీకరించారు. జెఎన్‌టియు కళాశాల, అగ్రికల్చర్, హార్టికల్చర్, ఇంజనీరింగ్ పాలిటెక్నిక్ కళాశాలలో, స్థానిక కనిగిరి పోలీస్ స్టేషన్ ఎఎస్ఐ మధుసూదనాచారి ఆధ్వర్యంలో, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ భాగ్యలత, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ గంగయ్య, ప్రభుత్వ, ప్రయివేట్ కళాశాలలో, మసీదులలో, ముస్లిం మైనార్టీ జెఎసి వ్యవస్థాపకుడు ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగురవేసి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఇండియన్ పబ్లిక్ స్కూల్ ఆధ్వర్యంలో 2500 అడుగులు పొడవు ఉన్న జాతీయ జెండాతో కదిరి క్రాస్ రోడ్ నుంచి ఎంపిడిఒ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. **సుండుపల్లి :** మండలంలోని తహశీల్దార్ కార్యాలయంలో 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా మంగళవారం నిర్వహించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ప్రయివేట్ విద్యా సంస్థలు, ప్రభుత్వ సంస్థలు, బ్యాంకులు అన్ని సచివాలయాలు పల్లె పల్లెలో మూడు రంగుల జెండా రెపరెపలాడింది. కార్యక్రమంలో తహశీల్దార్ మహేశ్వర్‌రెడ్డి, విఆర్‌ఒలు, విఆర్‌ఎలు, ఎఎస్ఐ రమణ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. **పెద్దమండ్యం :** 77వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం మండల వ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలతో పాటు వివిధ రాజకీయ పార్టీల నాయకులు జాతీయ జెండా ఎగురవేశారు. పాఠశాల విద్యార్థులు పుర వీధుల్లో ర్యాలీ చేస్తూ జెండా వందనం, జాతీయ గీతాలు, కొళాటాలు చేస్తూ ప్రతి ఒక్కరికి స్ఫూర్తి నిచ్చేలా వేడుకలు నిర్వహించారు. **పుల్లంపేట :** ఉత్తమ తాసిల్దార్ గా నరసింహ కుమార్ రాజంపేట ఎమ్మెల్యే మేడ వెంకట మల్లికార్జున రెడ్డి, ఆర్డీవో రామకృష్ణ రెడ్డి చేతుల మీదుగా మంగళవారం ఆర్డిఓ కార్యాలయంలో ఉత్తమ తాసిల్దార్ ప్రశంసా పత్రం అందుకోవడం జరిగింది. 77వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉత్తమ ప్రతిభ కనబరిచిన రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు అందజేసే పురస్కారాలలో ఉత్తమ తహసిల్దార్ గా పురస్కారాం అందుకున్నారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తన సేవలను గుర్తించి తనకు పురస్కారం అందజేయడం ఆనందంగా ఉందని. భవిష్యత్తులో మండల ప్రజలకు మరింత బాధ్యతగా చేరువై సమస్యలు పరిష్కరించడానికి అన్నివేళలా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలియజేశారు. ఈ ప్రశంస పత్రం నాకు మరింత బాధ్యతను పెంచిందని తెలిపారు. **రైల్వేకోడూరు :** రైల్వే కోడూరు పట్టణంలోని టోల్గేట్ సెంటర్ వద్ద నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు విద్యార్థులతో కలిసి స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వైసిపి నాయకులు కొల్లం గంగిరెడ్డి, వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజరెడ్డి, ఉపసర్పంచ్ తోటశివసాయి, మాజీ జడ్‌పిటిసి రాజేశ్వరి, టూరిజం డైరెక్టర్ నాగేంద్ర,శివారెడ్డి, నాగరాజ పాల్గొన్నారు. **రాజంపేట అర్బన్ :** 77వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా విశ్రాంత ఆర్మీ జవాన్ ప్రసాద్, ఉపాధ్యాయులు రామును రాజంపేట నియోజకవర్గ నాయకులు ఎల్లటూరు శ్రీనివాసరాజు పార్టీ కార్యాలయంలో మంగళవారం పూలమాల, శాలువాలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. **ములకలచెరువు :** దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ములకలచెరువు విద్యుత్ శాఖ మండల జెఇఒగా పనిచేస్తున్న సురేంద్రకు ఉత్తమ జెఇఒగా ప్రతిభా పురస్కారం లభించింది. విద్యుత్ పంపిణీ సంస్థ కార్యాలయంలో ఆయనకు తిరుపతి సాంకేతిక పర్యవేక్షక ఇంజనీర్ కృష్ణారెడ్డి చేతుల మీదుగా ఈ ప్రతిభా పురస్కారం అందుకున్నారు.


కలకడ : సైనికుల వేషధారణలో చిన్నారులు


పెనగలూరు : జాతీయ జెండాలతో ర్యాలీ చేస్తున్న ఎస్‌ఎఫ్ఐ నాయకులు


బి.కొత్తకోట : నగర పంచాయతీ కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న సిబ్బంది


వీరబల్లి : సమర్థివాండ్లపల్లెలో జెండా ఆవిష్కరిస్తున్న ఎంపిపి

ఉత్తమ సేవలకు ప్రశంసా పత్రాలు

ప్రజాశక్తి-యంత్రాంగం: జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో, స్వచ్ఛంద సంస్థ ద్వారా సమాజానికి ఉత్తమ సేవలు అందించిన అధికారులు, సిబ్బందికి, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు 77వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పుస్కరించుకుని ప్రశంసా పత్రాలు ప్రదానం చేశారు. సోమవారం పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి చేతుల మీదుగా అవార్డులను ప్రదానం చేశారు. మంత్రితో పాటు కలెక్టర్ గిరీష, ఎస్‌సి గంగాధర్‌రావు, వివిధ శాఖల అధిపతులు ఉన్నారు.


రాజంపేట : పురస్కారం అందుకుంటున్న మున్సిపల్ కమిషనర్ జనార్దన్‌రెడ్డి


నిమ్మనపల్లి : ప్రశంసా పత్రం అందుకుంటున్న డాక్టర్ రమేష్


కలకడ : ప్రశంసా పత్రం అందుకుంటున్న బాషా మొహిద్దీన్


బి.కొత్తకోట : ప్రశంసా పత్రం అందుకుంటున్న ఎస్ఐ రమేష్


కలికిరి : ప్రశంసా పత్రాలతో కెవికె శాస్త్రవేత్తలు


రాజంపేట : ప్రశంసా పత్రం అందుకుంటున్న సిఐ నరసింహారావు


పుల్లంపేట : ప్రశంసాపత్రం అందుకుంటున్న తహశీల్దార్ నరసింహకుమార్


ములకల చెరువు : ఉత్తమ జెఇఒగా ప్రతిభా పురస్కారం తీసుకుంటున్న సురేంద్ర

రక్తదానం ప్రాణదానంతో సమానం



రక్తదానం చేస్తున్న ఎస్ఐ అబ్దుల్ జహీర్

ప్రజాశక్తి-నందలూరు

రక్తదానం చేయడం ద్వారా పలువురి ప్రాణాలు నిలబెట్టిన వారు అవుతారని ఎస్ఐ మహమ్మద్‌అబ్దుల్ జహీర్ అన్నారు. మంగళవారం అరవపల్లిలోని ఆర్‌అండ్‌బి అతిథిగృహంలో హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో రక్తదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఉప సర్పంచ్ ఇబ్బు, పల్లె గ్రీష్మంత్‌రెడ్డి, సుబ్బరాయుడు, ప్రవీణ్, కానిస్టేబుల్స్ మహేంద్ర, దర్బార్ లతోపాటు పలువురు రక్తదానంలో పాల్గొన్నారు. రక్తదానంలో పాల్గొన్న వారికి పంచాయితీ వైస్ సర్పంచ్ పుష్పలత, హిమగిరి నాథ్‌యాదవ్‌లు పండ్లరసాలు అందించారు.. విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీలో విజేతలకు జనసేన నేత ఎల్లటూరు శ్రీనివాసరాజు, విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు పల్లె గ్రీష్మంత్ రెడ్డి, బహుమతులను అందించారు. విజ్‌డమ్ స్కూల్ యాజమాన్యం బ్రాస్ మెడల్స్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డిపల్లె మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ జంబు సూర్యనారాయణ, జిల్లా వక్ఫ్‌బోర్డ్ మైనారిటీ కార్యదర్శి సయ్యద్ అమీర్, మండల కో ఆప్షన్ సభ్యులు కరీముల్లా ఖాన్, హెచ్‌ఆర్‌పిసిఐ డైరెక్టర్ కృష్ణారెడ్డి, మహిళా అధ్యక్షురాలు మేరీ, నందలూరు ఉపసర్పంచ్ ఇబ్బు, హ్యూమన్ రైట్స్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు డేవిడ్,కళ్యాణ్ రాజ్, నాయకులు జుల్ఫికర్, గోపీనాథ్ యాదవ్. రెడ్ క్రాస్ సొసైటీ కి చెందిన తేజ, సుధాకర్, ప్రశాంతి పాల్గొన్నారు.

వృద్ధులకు ఉచిత భోజనం

రామాపురం : ప్రేమాలయంలో వృద్ధులకు అన్నదానం చేయడంతో సంతో షంతో పాటు సంతృప్తినిచ్చిందని విఆర్‌డిఎస్ సురేంద్రరెడ్డి పేర్కొ న్నారు. మండలంలోని బండపల్లి సమీపంలోని ప్రేమాలయం మంగళవారం వీరబ ల్లికి చెందిన దుగ్గనపల్లి కృష్ణారెడ్డి డిగ్రీ కళాశాల వ్యవ స్థాపకుడు క్రిష్ణారెడ్డి పంచమ వర్థంతిని పుర స్కరించుకుని వారి కుమారుడు సురేంద్రరెడ్డి ఆధ్వ ర్యంలో ప్రేమాలయం వృద్ధాశ్రమంలో వంద మంది వృద్ధులకు అన్న దానం నిర్వహించారు. కార్యక్రమంలో మేనేజర్ దేవనాద్‌రెడ్డి, చలమారెడ్డి, భాస్కర్‌పాల్గొన్నారు.


రాజంపేట : విశ్రాంత ఉద్యోగులను సన్మానిస్తున్న శ్రీనివాసరాజు

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి-బి.కొత్తకోట

రోడ్డు ప్రమాదంలో ముగ్గురు తీవ్రంగా గాయపడిన సంఘటన బి.కొత్తకోట మండలంలో మంగళవారం చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళితే .. మండలంలోని బడికాయలపల్లె మార్గంలో బద్దిపల్లెగుట్ట, జగనన్న కాలనీ సమీపంలో ద్విచక్ర వాహనం, కారు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో వెంకటేష్ ,బాలాజీ, ఆంజిలు తీవ్రంగా గాయపడ్డారు. వీరిని 108 వాహనంలో బి.కొత్తకోట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వైద్యులు సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం క్షతగాత్రులను మదనపల్లి జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.


రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వెంకటేష్